క్లుప్తంగా

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

కృష్ణా: మండలంలో వివిధ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి విద్యాశాఖ అధికారులు అమీన్‌రెడ్డి, నరేష్‌లకు వినతిపత్రం అందించారు. గౌరవ వేతనాలను పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆంజనేయులు, మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మక్తల్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ సుధారాణి అన్నారు. సోమవారం ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండలంలోని అనుగొండ, కర్ని జెడ్పీహెచ్ఎస్‌లో బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాలికలకు ర్యాగింగ్, వేధింపులు, సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలపై అవగాహన కల్పించారు. బాలికలకు ఎవరైన వేధింపులకు గురిచేస్తే వెంటనె 100 డయల్ చేయాలని ఎస్‌ఐ సూచించారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు బాల్‌రాజ్, సమీన బేగం, లయక్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు సంరక్షించాలి



దామరగిద్ద: మండలంలోని కంసాన్‌పల్లి చంద్రమౌళేశ్వర ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో నారాయణపేట ఆర్‌వీఎల్ఎల్ బీఎస్ అధ్యక్షుడు గందె రవికాంత్, రాష్ట్ర కమిటీ సభ్యుడు లికిరఘుబాబు, మధుసూదన్‌రెడ్డి, సత్యంరెడ్డి ఆలయ ధర్మకర్త విరుజ మల్లికార్జున్ పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మరికల్: బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన చేశారు. ఈ సందర్భంగా బీడీ కార్మిక సంఘం నాయకులు బాలకిష్ట, లక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రమాదం అంచున ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకీడుస్తున్న బీడీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. వెంటనే అర్హులైన బీడీ కార్మికుల అందరికి ఇళ్ల స్థలాలు, పింఛన్, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.10 లక్షల బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిచ్చారు.

పాఠశాల ప్రహరీకి ఆర్థిక సహాయం



మరికల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం కోసం నర్వ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి సోమవారం తనవంతు సహాయంగా రూ. 25 వేల విరాళాన్ని హెచ్ఎంకు అందజేశారు. హెచ్ఎం మనోరంజిని ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం దత్తాత్రి, అశోక్, అనంత్‌రెడ్డి, జనార్దన్, గోపి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నారాయణపేట టౌన్: కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీజేపీ నియోజకవర్గ విస్తారక్ సుమలత పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శక్తి కేంద్రాల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం సుమలతను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కమల, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌వర్ధన్, పట్టణ అధ్యక్షుడు రఘురామయ్యగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, సత్యనారాయణ, చంద్రశేఖర్, పాండు, రాజు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో బాబాకు అభిషేకం చేస్తున్న ఎస్పీ వెంకటేశ్వర్లు



సుభాష్‌రోడ్‌లోని అవధూత మఠంలో స్వామివారి పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

సద్గురు దేవా.. పాహిమాం

నారాయణపేట టౌన్: వ్యాస గురుపౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సాయివిజయ్ కాలనీలోని సాయి హనుమాన్ మందిరంలో ఉదయం కాగడ హారతి, గణపతి పూజ అనంతరం అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య సాయి బాబాకు క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. మధ్యాహ్న మహా మంగళ హారతి ఇచ్చారు. అంతకు ముందు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి శాలువా సన్మానించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గందె చంద్రకాంత్, సుదర్శన్‌రెడ్డి, సుభాష్, జగదీష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అవధూత నర్సింహస్వామి మఠంలో..

సుభాష్‌రోడ్‌లోని అవధూత నర్సింహస్వామి మఠంలో స్వామివారికి రుద్రాభిషేకం, పాదుకపూజ, మహామృత్యుంజయ యుక్త గురు గాయత్రి యజ్ఞం చేపట్టారు. పట్టణ శివారులో పగిడిమార్రి రోడ్‌లోని వెలసిన మాత మాణికేశ్వరి ఆశ్రమంలో సోమవారం వీర ధర్మజ మాణికేశ్వరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ



మక్తల్‌లో పూజలు చేస్తున్న భక్తులు

జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గందె అనసూయ, కౌన్సిలర్లు బండి రాజేశ్వరి, శిరీష, మేఘన, సరిత, ఆశ్రమ కమిటీ సభ్యులు బండి శివరాంరెడ్డి, దశరథ్, దూస సీతారాములు, సత్యనారాయణ, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు. అలాగే స్థానిక అమృత సాయి మందిరంలో బాబాకు పూజలు నిర్వహించారు. ఎస్పీ వెంకటేశ్వర్లు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురుపూజలు నిర్వహించారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

మండలంలోని మందిపల్లి హనుమాన్ ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ప్రాచరం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.

మక్తల్: పట్టణంలోని శిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణిమ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాగనూర్: మండలంలోని ఉజ్జెల్లిలో గురువులకు పాదపూజ చేశారు. అనంతరం అన్నదాత బైని శేఖర్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో నేరడగం పంచమ సిద్ధలింగ మహాస్వాములు, వడ్వాట్ నర్సిములు తాతా, బైరంపల్లి భూషన్న తాత పాల్గొన్నారు. మండలంలోని నేరడగం మఠంలో పక్షిమాద్రి మఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగా మహాస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఊట్కూరు: మండలంలోని నిడుగుర్తి షిరిడిసాయి మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు.

కృష్ణా: చేగుంట పార్వతి పరమేశ్వర దేవస్థానంలో వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతులుకు గురుపూర్ణిమ సందర్భంగా వారికి పాదపూజ, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కిల్లె బృహన్మఠ పీఠాధిపతి శ్రీ శాంతమల్ల శివచార్య మహాస్వామి, క్షీరలింగ మహాస్వామి, కడెచూర్ మఠం పీఠాధిపతి గురుమూర్తి శివాచార్య మహాస్వామి, క్షీరలింగమహాస్వామి పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని పల్లెగడ్డలో శివపార్వతి కళానాట్య మండలి కళాకారులు గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూసల్‌పహాడ్‌కు చెందిన తమ గురువు తిరుపతయ్యను ఘనంగా సన్మానించుకొని పాదభివందనం చేసుకున్నారు.



నేరడగం పీఠాధిపతిని సన్మానిస్తున్న భక్తులు



నిడుగుర్తిలో..



పల్లెగడ్డలో..



చేగుంటలో..



మందిపల్లిలో గురువులకు పాదపూజ చేస్తున్న శిష్యులు



నారాయణపేటలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

కోస్గి: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అనంతపూర్ జిల్లాకు చెందిన ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీవెంకటేశ్వర శివసాయి అయ్యప్ప ఆలయాల ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు రాష్ట్రస్థాయి ప్రముఖులు పాల్గొని ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను రైతులకు సమగ్రంగా వివరించారు. ఎలాంటి రసాయనిక ఎరువులు వినియోగించకుండా ఆవు పేడ, ఆవు మూత్రం, వివిధ రకాల సహజసిద్ధమైన కొన్ని రకాల ఆకులతో తయారు చేసే మందులు వినియోగించి ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటల ఉత్పత్తులు ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయ



అతిథులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ఉత్పత్తులను వినియోగించుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ కుమార్, ప్రముఖ కవి ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి, వివేకానంద సామాజిక సేవా సంస్థ రాష్ట్ర ప్రచారక్ కృష్ణ స్వామి, టంకు మురళి. నాగేశ్వర్ రావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

దామరగిద్దలో డబుల్ రహదారి పనులు



బీటీ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న డీఈ

దామరగిద్ద: మండల కేంద్రంలోని సంజీవరాయ చౌరస్తా నుంచి గ్రామ పంచాయతీ వరకు ఉన్న ఇరుకు రోడ్డు ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రెండు రోజులుగా బీటీ నిర్మాణం పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. మరో రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయని ఆర్‌అండ్‌బీ డీఈ రాములు తెలిపారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చొరవతో ప్రత్యేక నిధుల మంజూరు కావడంతో పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ పనులకు చర్యలు చేపట్టారు. డీఈ పర్యవేక్షణలో మొత్తం 700 మీటర్ల రహదారి విస్తరణలో జీఎస్‌బీతో పాటు బీటీ నిర్మాణం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి శరణప్ప, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

కోస్గి: కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో వారు పర్యటించి ఇంటింటి ప్రచారం చేశారు. ముందుగా స్థానిక తిమ్మన బావి శివాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాదయాత్రను ప్రారంభించారు. పలు కాలనీల్లో తిరుగుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అవినీతిని వివరించారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని సీఎం కుటుంబం దోచుకుంటుందన్నారు. ప్రజా జనరంజక పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, భాను నాయక్, ఇద్రీస్, నాయకులు నాగులపల్లి శ్రీనివాస్, నరేందర్, దేవేందర్, సురేష్, వెంకట్రాములు, సలీం, ఆసీఫ్, ఫెరోజ్, ఇజాజ్, వెంకట్, గిరిప్రసాద్‌రెడ్డి, నర్సింహ, వెంకటయ్య, విద్యాసాగర్, ప్రతాప్, ప్రభాకర్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

మక్తల్: మండలంలోని పంచలింగాల గ్రామానికి చెందిన బాలరాజుకు సోమవారం రూ.28 వేలు సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యాయి. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బాధితుడికి చెక్కు అందించారు. కార్యక్రమంలో నాయకులు రాంలింగం, శేఖర్‌రెడ్డి, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలి



ఊట్కూరు: మండల కేంద్రంలో శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని కేటాయించాలని సోమవారం ఎల్‌బీనగర్ కాలనీవాసులు తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వార్డుమెంబర్ నర్సింహరాజు మాట్లాడుతూ కాలనీలో శ్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎల్‌బీనగర్ ప్రాంతవాసులకు ప్రత్యేకంగా ప్రభుత్వం శ్మశాన వాటికకు ఎకరా స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో హన్మంతు, నాగేష్, వకీల్ రోశనప్ప, అశోక్, నారాయణ, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ రద్దు చేసే వరకు పోరాటం

మరికల్: మండలంలోని చిత్తనూర్ శివారులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీ రద్దు చేసే వరకు తమ ఉద్యమం ఆగదని మూడోరోజు సోమవారం గ్రామస్తులు రిలే దీక్ష చేపట్టారు. కంపెనీ చుట్టూ 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రాణాలను అడ్డుపెట్టైన సరే కంపెనీ రద్దు చేసే వరకు తమ పోరాటాలను ఆపే ప్రసక్తే లేదని తెల్చిచెప్పారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

నారాయణపేట టౌన్: రక్తదానం మహాదానం అని, ఆపదలో ఉన్న వ్యక్తికి ప్రాణదానం చేసిన వారవుతారని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ అన్నారు. గురు పూర్ణిమను పురస్కరించుకుని సోమవారం సాయివిజయ్ కాలనీలో స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం శిబిరంలో 43 మంది రక్తదానం చేసినట్లు ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు సిబ్బంది తెలిపారు. ప్రతి ఏటా స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని గందె అనసూయ అన్నారు. వారు సామాజిక కార్యక్రమాల్లో విస్తృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్నేహ మిత్ర మండలి



రక్తదానం చేస్తున్న చైర్‌పర్సన్ గందె అనసూయ

సభ్యులు డాక్టర్ మదన్మోహన్‌రెడ్డి, డా. బాలాజీ రావు, సిద్ది వెంకట్రాములు, మిర్చి వెంకటయ్య, సైదప్ప, గుత్తి రమేష్, తరుణ్, రామ్, మల్లేష్, డాక్టర్స్ అసోసియేషన్ కమిటి సభ్యులు డాక్టర్ శివచందర్ గౌడ్, డా. విశ్వనాథ్, షిర్డీ సాయి హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జెడ్పీ స్కూల్ హెచ్‌ఎంగా కనకప్ప



కనకప్పను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కనకప్ప సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన జీహెచ్ఎం రాజేంద్రకుమార్ ఇటీవల డీఈఓ కార్యాలయంలో సీఎంఓగా బదిలీపై వెళ్లారు. అయితే ఆయన తర్వాత సీనియర్‌గా ఉన్న సత్యనారాయణ, మాధవి నాట్ విల్లింగ్ ఇవ్వడంతో కనకప్ప పేరుతో ఆర్డర్ ఇచ్చారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, మాధవి, భానుప్రకాష్, విజయ్‌కుమార్, లక్ష్మణ్, మధుసూధన్‌రావు, సురేఖ, నిర్మల, శిరీష, వెంకటేష్, మాణిక్యప్ప పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' తరలిన నాయకులు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న పీఓడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు

నారాయణపేట టౌన్: హైదరాబాద్‌లోని సివిల్ సప్లయ్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాకు సోమవారం జిల్లా కేంద్రం నుంచి పీఓడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో పేదలు పస్తులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 12 రకాల నిత్యావసర సరకులు అందించాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల సగం ధరలకే సబ్సిడీ ఇవ్వాలన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతున్న వాటిని కట్టడి చేయడం లేదని వెంటనే ధరలు కట్టిడి చేయాలని కోరారు. తరలివెళ్లిన వారిలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సునీత, మంజుల, లక్ష్మి, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కాశీనాథ్, జిల్లా కార్యదర్శి ప్రతాప్, సహా కార్యదర్శి సలీం, నాయకులు ఇస్మాయిల్, రవి, కాశీ, కృష్ణ, అంజి ఉన్నారు.

కోటకొండపై వివక్ష తగదు



మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

నారాయణపేట రూరల్: అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండలంగా ప్రకటించడంపై బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష విడనాడాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం 55వ రోజు జరిగిన నిరసన దీక్షల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు, మండలాలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన వెంటనే కోటకొండ గ్రామస్తులు అన్ని అర్హతలు ఉన్న తమ గ్రామాన్ని మండలం చేయాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు. ఇటీవల వరుసగా ఎన్నో అనవరమైన గ్రామాలను మండలాలుగా చేసిన కేసీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే కోటకొండపై వివక్ష చూయిస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే చొరువ తీసుకుని వెంటనే కోటకొండను మండలంగా ప్రకటింపచేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాల, 300పడకల ఆస్పత్రి, చేనేతలకు టెక్స్‌టైల్ పార్కు, సైనిక్‌స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, రాము, కెంచె శ్రీనివాస్, యాదగిరి, చెన్నప్ప, సలీం, నర్సింహులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్ రద్దు చేయాలి

మక్తల్: మండలంలోని చిట్యాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయురాలు సంధ్య డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ సర్పంచ్ జానకి, ఎంపీటీసీ ముదుమాల రామలింగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు 220 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఇప్పటికే పాఠశాలలో విద్యార్థులకు తగ్గ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు సతమతమవుతుంటే డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయురాలు సంధ్య వెళ్లడం సరికాదన్నారు. విద్యార్థుల



పాఠశాలలో సమావేశం నిర్వహించిన సర్పంచ్, గ్రామస్తులు

భవిష్యత్ దృష్ట్యా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



కోళ్ల వెంకటేష్‌ను సన్మానిస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

మక్తల్: మత్స్యశాఖ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు, పట్టణానికి చెందిన కోళ్ల వెంకటేష్‌ను బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. మండల కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుగౌడ్, నాయకులు నర్సిములుగౌడ్, సత్యనారాయణగౌడ్, రవికుమార్, విజయ్ కుమార్, నర్సిములు యాదవ్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

కోస్గి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి ప్రతినిధులతో కలిసి గుండుమల్ మండల జెడ్పీ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు సొంత నిధులతో నోట్ పుస్తకాలు, పలకలు సమకూర్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, జీహెచ్ఎం వెంకట్రాముడు, సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు విష్ణు, సీఆర్పీ దస్తయ్య, ఉపాధ్యాయులు నస్రీన్ తోపాటు పలువురు పాల్గొన్నారు.



నోటు బుక్కులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయుడు, తదితరులు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



లబ్ధిదారులకు గుడ్లు అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్

మాగనూర్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్‌వాడీ టీచర్ నీలమ్మ అన్నారు. మండలంలోని కొత్తపల్లి అంగన్‌వాడీ -1లో గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు ఆమె పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లలితమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.